తాంసి : ఇచ్చోడకు బయలుదేరివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

నార్నూర్ : ధర్నాలో నినాదాలు చేస్తున్న రైతులు, నాయకులు

ఇంద్రవెల్లి : ధర్నాలో మాట్లాడుతున్న రైతులు, నాయకులు

కుంటాల : బీఆర్ఎస్ నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు

కడెం: తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న రైతులు, నాయకులు

ముథోల్ : నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

బైంసా : ర్యాలీగా వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

కుభీర్‌లో రైతులతో ర్యాలీ తీస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రుణమాఫీ చేయకుంటే ఉద్యమం తప్పదు

- రైతులపై అక్రమ కేసులు పెడితే చూస్తూ ఊరుకునేది లేదు
- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గాలు, మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతుల ధర్నాలు

బోథ్ : ధర్నాలో మాట్లాతున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఇచ్చోడ, ఆగస్టు 22 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయక పోతే రైతు ఉద్యమానికి సిద్ధమని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హెచ్చరించారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ఆదేశాను సారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేసీఆర్ పిలుపు మేరకు గురువారం బోథ్ మండలకేంద్రంలో సుమారు 4 వేల మంది రైతులతో ధర్నాలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొని మాట్లాడారు. రుణమాఫీ కాలేదని సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించిన రైతులపై కేసులు పెట్టడం దారుణమ న్నారు. రుణమాఫీ చేసి రైతులతో పాలా భిషేకం చేసుకోవాలని కానీ చేయకుండా పాడెకట్టించుకున్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని ఎద్దేవా చేశారు. పాసు పుస్తకం ప్రామాణికంగా రుణమాఫీ చేయాలన్నారు. రైతు బంధు సాయం వెంటనే అందించాలన్నారు. ఆగస్టు 15 లోగా రైతులందరికీ రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి యాదాద్రి లక్ష్మీ నర సింహ స్వామి మీద ఒట్టు పెట్టి మాట తప్పారన్నారు. ఈ పాపాత్ముడైన ముఖ్య మంత్రిని క్షమించి, తెలంగాణ ప్రజలపై దయ ఉంచాలని యాదగిరి నరసింహా స్వామిని వేడుకున్నారు. మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి రుణమాఫీ పూర్తిగా జరగలేదని, మిగిలిన రూ.12 వేల కోట్లు కూడా విడుదల చేస్తామని ప్రకటించారు. మరో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి 17 లక్షల మందికి ఇంకా రుణమాఫీ కాలే దని అంటున్నారన్నారు. ఇందులో ఎవరి మాట నిజమో తెలియక, రుణమాఫీ కాక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతు న్నారన్నారు వ్యవసాయ కార్యాల యాలు, బ్యాంకులు, కలెక్టరేట్ల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఏనుగు కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ ప్రీతమ్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శిరీష్ రెడ్డి, బీఆర్ఎస్ నాయ కులు గాడ్గె సుభాష్, పండు, రమేశ్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

నేరడిగొండ, ఆగస్టు 22 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు రైతులందరికీ 2 లక్షల రుణాలు మాఫీ చేసేదాకా వదిలేది లేదని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనం తరం ఇచ్చోడలో ధర్నాకు రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు రాథోడ్ సజన్, తుల శ్రీనివాస్, కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, తదితరులున్నారు.

ఇచ్చోడకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

తాంసి, ఆగస్టు 22 : ఇచ్చోడ మండలకేం ద్రంలో రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టగా బీఆర్ఎస్ మండల మాజీ కన్వీనర్ కృష్ణ రత్న ప్రకాశ్, పార్టీ నాయకులు వినోద్ రెడ్డి, మహేందర్, రఘు, రమణ, అశోక్, మల్లయ్య, ఉత్తం, చంద్రయ్య, కార్యక ర్తలు తరలివెళ్లారు.

భీంపూర్, ఆగస్టు 22: ఇచ్చోడలో చేపట్టిన ధర్నాకు మాజీ జడ్పీటీసీ కుమ్ర సుధా కర్, వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న, నాయ కులు మేకల నాగయ్య, జీ నరేందర్ యాదవ్, నితిన్,ఎం. కల్చాప్‌యాదవ్, సంజీవ్‌రెడ్డి, జహూర్ అహ్మద్, లింబాజీ, అఫ్రోజ్, రైతులు , కార్యకర్తలు వెళ్లారు.

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

నార్నూర్, ఆగస్టు 22 : రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని జడ్పీ మాజీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద రుణమాఫీ చేయనందుకుగాను రైతులతో కలిసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తొడసం నాగోరావు, ఉద్వేత రూపేవ్, ఆడే సురేశ్, ఉదయ్, సయ్యద్ కాశీం, రాథోడ్ రమేశ్, ముసా, మెస్రం హన్మంత్‌రావు, రైతులు ఉన్నారు.

రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి

ఇంద్రవెల్లి, ఆగస్టు 22 : రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల కో ఆర్డినేటర్ షేక్ సుఫి యాన్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాలాభి

నేరడిగొండలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే జాదవ్ అనిల్

షేకం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేపట్టారు. ఈ కార్య క్రమంలో జడ్పీ మాజీ కో ఆప్షన్ సభ్యు లు మహ్మద్ అబ్దుల్ అమ్జద్, మండల మాజీ కో ఆప్షన్ సభ్యుడు మిర్జా జిలానీ బేగ్, మాజీ ఎంపీటీసీ మడావి భీంరావ్, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు శ్రీని వాస్, మైనార్టీ మండల నాయకులు మిర్జా నవాబ్‌బేగ్, ఎండీ మసా, నాయ కులు సతీశ్, రాజేశ్, రాంనివాస్, జాదవ్ ప్రకాశ్, పుర్కా చిత్రు, ధరణి ధన్‌రాజ్. ధట్టే సుమీద్, అంగద్, బాల్‌సింగ్, తది తరులు పాల్గొన్నారు.

ఖానాపూర్, ఆగస్టు 22 : ఖానాపూర్ పట్ట ణంలోని తెలంగాణ చౌరస్తా వద్ద రైతు లతో కలిసి ధర్నా చేశారు. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ కల్వకుంట్ల నారా యణరావు, నాయకులు గౌరికర్ రాజు, నరేందర్ రెడ్డి, శ్రావణ్, దివాకర్, సుమిత్, వాల్‌సింగ్, చంద్రవాస్, రమేశ్, నగేశ్, మల్లేశ్, రాజన్న, నర్సయ్య పలు గ్రామాల రైతులు, బీఆర్ఎస్ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దస్తురాబాద్, ఆగస్టు 22: బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు దస్తురాబాద్‌లో బీఆర్ఎస్ నాయ కులు రైతు ధర్నా చేశారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు ఐలయ్య యాదవ్, రాజనర్సయ్య, రాజన్న, శంకర్, సుధాకర్, రాజలింగు, గోపి, గంగన్న, విజయ్ తదితరులున్నారు.

కుభీర్, ఆగస్టు 22 : కుభీర్‌లో బైంసా–కు భీర్ రహదారిలోని తెలంగాణ తల్లి విగ్ర హానికి పాలాభిషేకం చేసి అక్కడి నుంచి వివేకానంద చౌరస్తా, అటు నుంచి అన్న బావు సాఠే కూడలిలో సాఠే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ధర్నా చేసి ర్యాలీగా అక్కడి నుంచి తహ సీల్ కార్యాలయం ఎదుట బైఠాయించి నినాదాలతో హోరెత్తించారు. అనంతరం తహసీల్దార్ సోముకు వినతిపత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎన్నీల అనిల్, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు కిరణ్ కొమ్రెవార్, వైస్ ఎంపీపీ మొహియొద్దీన్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కే.రాజన్న, చాత మాజీ ఎంపీటీసీ ఎశాల విఠల్, మాజీ సర్పంచ్ జీ.బాబు, సోషల్ మీడియా మండల ఇన్‌చార్జి గడ్డం సంజీవ్, డీ దేవీదాస్, తోట శేఖర్, మెంచు రాములు, జీ.రమేశ్, కే.లక్ష్మణ్, రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

కడెం: కడెం మండల కేంద్రంలో నిర్మల్–మంచిర్యాల ప్రధాన రహదారిపై రైతులు, బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాల యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు నల్ల జీవన్ రెడ్డి, మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండీ రఫీక్, మాజీ ఎంపీపీ రాజేశ్వర్ గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ సతీశ్, నాయకులు ముబా రక్‌బీన్, తదితరులున్నారు.

ముథోల్, ఆగస్టు, 22: ముథోల్‌లో రైతు లతో కలిసి బీఆర్ఎస్ నాయకులు, కార్య కర్తలు ధర్నాచేశారు. అనంతరం తహసీ ల్దార్ శ్రీకాంత్‌కు వినతి పత్రాన్ని అంద జేశారు. ఈ నిరసనలో బీఆర్ఎస్ నాయ కులు విట్టల్ కాంబ్లే, బండారి గంగాధర్, అశోక్, నరేందర్, చిన్నన్న, ముత్యం, శంకర్, సాయన్న,తదితరులున్నారు.

కుంటాల/లోకేశ్వరం/నర్సాపూర్ (జి), ఆగస్టు, 22: ఆగస్టు 15 లోపు పంట రుణాలు మాఫీ చేస్తామని కాంగ్రెస్

ఖానాపూర్ రైతుల ధర్నా

సర్కారు మోసం చేసిందని ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, పార్టీ నియోజక వర్గ సమన్వయ కమిటీ సభ్యుడు లోలం శ్యాంసుందర్ అన్నారు. మండలంలోని ఆర్లీ క్రాస్ రోడ్ వద్ద కుంటాల, లోకే శ్వరం, నర్సాపూర్ (జీ) మండలాలకు చెందిన రైతులు, కార్యకర్తలతో జాతీయ రహదారిపై ధర్నా చేశారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ కుంటాల మండల కన్వీనర్ పడకంటి దత్తు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెంటవార్ దశరథ్, సొసైటీ మాజీ చైర్మన్ కుమ్మరి భాస్కర్, లోకే శ్వరం మాజీ ఎంపీపీలు సాయన్న, సాగర్, సోషల్ మీడియా మండల కన్వీ నర్ బండి ప్రశాంత్, ఎస్సీసెల్ కన్వీనర్ దిగంబర్, ఎస్టీసెల్ కన్వీనర్ భోజన్న, అందకూర్ మాజీ సర్పంచ్ దాసరి కిషన్, భోజారెడ్డి, శ్రీనివాస రావు, వంశీ, రమేశ్, కడారి రాజు, సాయారెడ్డి, కార్య కర్తలున్నారు.

బైంసా, ఆగస్టు, 22 : పట్టాదారు పాసు పుస్తకం కలిగిన కుటుంబంలోని ప్రతి రైతుకూ రూ.2 లక్షల రుణ మాఫీ చేయా లని బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ నాయకులు విలాస్ గాదేవార్ అన్నారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఆర్డీవో కోమల్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆర్డీవో కోమల్ రెడ్డికి వినతి పత్రం అందించారు. ఇందులో నాయకులు నంగి రాజేశ్వర్, రావుల పోశెట్టి, వాగ్మారే దిలీప్, రమేశ్, లక్ష్మణ్, అజయ్ రెడ్డి, నసీర్ బేగ్, తదితరులు ఉన్నారు.

ఉట్నూర్, ఆగస్టు 22 : రైతులను మోసం చేసిన ప్రభుత్వం ఎప్పటికీ నిలవదని మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ ఇన్‌చార్జి మండల అధ్యక్షుడు పంద్ర జైవంత్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని అంబే ద్కర్ చౌక్‌లో రైతులతో కలిసి ధర్నా చేశారు. మాజీ సర్పంచ్ బొంత ఆశారెడ్డి, సలీం, పుర్కబాపురావు, ధరణీ రాజేశ్, దావుల రమేశ్, అజయ్, ముజీబ్‌ఖాన్, రషీద్, సింగారే భరత్, సోనేరావు, బాబా, రైతులు, నాయకులు ఉన్నారు.

దస్తురాబాద్‌లో..

బోథ్‌లో ర్యాలీ తీస్తున్న ఎమ్మెల్యే జాదవ్ అనిల్

‘ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి’

ఎదులాపురం, ఆగస్టు 22: విద్యార్థులను మానసికంగా వేధిస్తున్న మావల మహాత్మా జ్యోతి బాపూలే పాఠశాల, కళాశాల జైనథ్(బా లురు) ప్రిన్సిపాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని అఖిల భార తీయ విద్యార్థి పరిషత్ జిల్లా కన్వీనర్ ఖాడ్సే అక్షయ్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావే శంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీ వల విద్యాలయంలోసమస్యలు తెలుసుకునేందుకు సందర్శించా మని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు సమ స్యలు వివరించారని, సరైన సదుపాయాలు లేక ఇబ్బంది పడుతు న్నామని తెలియజేశారని తెలిపారు. సమస్యలు తెలిపిన విద్యార్థు లను ప్రిన్సిపాల్ సంగీత వేధించడంతో పాటు టీసీలు ఇస్తానని బెదిరిస్తున్నదని ఆరోపించారు.

ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి

బేల, ఆగస్టు 22 : మావలలోని మహాత్మాజ్యోతి బాపూలే రెసిడె న్షియల్(జైనథ్) విద్యార్థులను వేధిస్తున్న ప్రిన్సిపాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలంటూ ఏబీవీపీ జిల్లా హాస్టల్ కన్వీనర్ మాడార్ హరిశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రిన్సిపాల్ విద్యార్థులకు టీసీలు ఇస్తామని విద్యార్థులను మానసికంగా వేధిం చడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దర్యాప్తు చేపట్టి ప్రిన్సి పాల్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీ వీపీ నాయకులు ఓం ప్రకాశ్, రేసు మనోజ్ రెడ్డి, రాపెల్లివార్ కృష్ణ, మనోజ్ రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన జేఏసీ నాయకులు

ఎదులాపురం, ఆగస్టు 22: కొంత మంది ఏబీవీపీ నాయకులు అకారణంగా బీసీ గురుకులం జైనథ్ ప్రిన్సిపాల్‌ను మానసిక వేధి స్తున్నారని తెలంగాణ మాదిగ జేఏసీ జిల్లా కమిటీ నాయకులు అన్నారు. ఈ మేరకు గురువారం కలెక్టర్ రాజర్షి షాను కలిసి విన తిపత్రం అందజేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ప్రిన్సిపా ల్‌పై ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. ఇక్కడ జేఏసీ జిల్లా అధ్య క్షుడు మల్యాల మనోజ్, జిల్లా ఉపాధ్యక్షుడు కత్తి గంగాధర్, జిల్లా కార్యదర్శి ముక్కెర, జిల్లా సహాయ కార్యదర్శి. కొల్లూరు స్వామి, నాయకులు భూమన్న, జామ్లే నాందేవ్, తదితరులు ఉన్నారు.

హంతకులను కఠినంగా శిక్షించాలి

ఇంద్రవెల్లి, ఆగస్టు 22 : కోల్‌కతా ఆర్జీకార్ హాస్పిటల్‌లో వైద్యు రాలిపై హత్యాచార ఘటనకు నిరసనగా మండలంలోని ముత్నూ ర్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలకు చెందిన విద్యార్థులు క్రమం భీం విగ్రహం వద్దకు విద్యార్థులు ర్యాలీగా చేరుకొని అక్కడ మానవ హారం చేపట్టి నిరసన తెలిపారు. హత్యకు గురైన వైద్య విద్యార్థిని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ఉపాధ్యాయులు తదితరులున్నారు.

జ్యూడిషియల్ విచారణ చేపట్టాలి

నిర్మల్ అర్బన్, ఆగస్టు 22: ఇటీవల పశ్చిమ బెంగాల్ మెడికల్ కళాశాలలో డాక్టర్‌పై హత్యాచారంపై జ్యూడిషియల్ విచారణ చేప ట్టాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హత్యను ఖండిస్తూ విద్యార్థినులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవ గాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్య క్షుడు నామత్కర్ నవీన్, విద్యార్థులు స్వాతి, అంకిత, సిద్ధు, సతీశ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

చెట్లతోనే మానవ మనుగడ

బోథ్, ఆగస్టు 22 : చెట్లతోనే మానవ మనుగడ సాధ్యమని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాయన్న అన్నారు. గురువారం మండ లకేంద్రంలోని ఐకేపీ కార్యాలయం సమీపంలో ఏక్ పెడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా ఐకేపీ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. మండల ప్రత్యేకాధికారి కిరణ్‌కుమార్ సోషల్ వెల్ఫేర్ పాఠశాల బోథ్ ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీవన్ రెడ్డి, ఏపీవో జగ్దే రావ్, ప్రిన్సిపాల్ రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

ఇచ్చోడ, ఆగస్టు 22 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించా లని జడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండ లంలోని గాంధీనగర్ గ్రామంలో ఎంపీపీఎస్ పాఠశాల ఆవరణలో ఎంపీడీవో లక్ష్మణ్‌తో కలిసి మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో ఏపీవో నరేందర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి మహ్మద్ అల్తాఫ్, ఈజీఎస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేరడిగొండ, ఆగస్టు 22: మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యా లయం ఆవరణ నేరడిగొండలో సీఈవో జితేందర్‌రెడ్డి మొక్కనా టారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రవికుమార్, ఎంపీడీవో రజ్వీర్, ఎంపీవో లక్ష్మణ్,పంచాయతీ కార్యదర్శి నర్సా రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఏమాయికుంటను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

ఇంద్రవెల్లి, ఆగస్టు 22 : మండలంలోని ఏమాయికుంట గ్రామ పంచాయతీ పరిధిలో పూర్తి స్థాయిలో అభివృద్ధి పనులు చేసి ఆద ర్శంగా తీర్చిదిద్దాలని డీఆర్డీవో సాయన్న అన్నారు. గురువారం మండలంలోని మండల పరిషత్ అధికారులతోపాటు ఈజీఎస్, ఐకేపీ శాఖకు చెందిన అధికారులతో కలిసి ఏమాయికుంట, గలి యబాయితండా గ్రామంలో పర్యటించారు. ఏమాయికుంట గ్రామపంచాయతీని మోడల్ గ్రామపంచాయతీగా ఎంపిక చేసి నట్లు తెలిపారు. ఇంటింటా సర్వే చేసి మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు, డ్రైనేజీ నిర్మించాలన్నారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, ఎంపీవో సుమీర్ హైమద్, మాజీ సర్పంచ్ జాదవ్ లకన్‌సింగ్, ఈజీఎస్ ఏపీవో జాదవ్ శ్రీనివాస్, జీపీ కార్యదర్శి జీవన్, ఐకేపీ సీసీ బామ్మే శ్రీరాం, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

బైక్ అదుపు తప్పి ఒకరి మృతి

బాసర, ఆగస్టు 22 : బైక్ అదుపు తప్పి ఒకరు మృతి చెందిన ఘటన గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కిర్గుల్(కే) గ్రామానికి చెందిన సాయన్న, ఆయన కుమారుడు సుభాష్ గురువారం నిజామాబాద్‌లోని జిల్లా గుంజిలి గ్రామానికి చెందిన వారి బంధువుల ఇంటికి గృహ ప్రవేశం ఫంక్షన్‌కి వెళ్లి వస్తుండగా బైక్‌పై నుంచి పడి సాయన్న మృతి చెందాడు. కుమారుడు సుభాష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు సుభాస్‌ను నిజామాబాద్ దవాఖానకు తరలించారు.ప్రమాదానికి కారణం తెలియాల్సి ఉంది.

బురదరోడ్డుపై పడి రైతుకు తీవ్రగాయాలు

భీంపూర్, ఆగస్టు 22: భీంపూర్ మండలం కరంజి(టి)కి చెందిన రైతు గజానన్ దేశ్‌ముఖ్, చిన్నయ్య వ్యవసాయ పనులకు వెళ్లి బైక్‌పై వస్తుండగా బురదరోడ్డుపై అదుపు తప్పి పడిపోయారు. గజానన్‌ను తలకు తీవ్రగాయమవడంతో మహారాష్ట్ర నాందేడ్ దవాఖానకు తరలించారు. కోమాలోకి వెళ్లినట్లు తెలిసింది. మరో రైతు చిన్నయ్య స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

సోన్, ఆగస్టు 22 : నిర్మల్ మండలంలోని నీలాయిపేట్ గ్రామ సమీపంలో గల ఎన్‌హెచ్–44 జాతీయ రహదారిపై గురువారం రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయలయ్యాయి. స్థానికులు తెలి పిన వివరాల మేరకు మామడ మండలం కిషన్‌రావుపేట్‌కు చెందిన ముగ్గురు యువకులు ద్విచక్రవాహనంపై నిర్మల్ నుంచి ప్రధాన రహదారిపై వెళ్తూ లారీని ఢీకొట్టారు. దీంతో ఇద్దరికి తీవ్ర గాయలయ్యాయి. స్థానికులు నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఏరియా దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

ప్రతి రోజూ పాఠశాలలకు వచ్చేలా చూడాలి

ఎదులాపురం, ఆగస్టు 22: విద్యార్థులు ప్రతి రోజూ పాఠశాలలకు వచ్చే విధంగా చూడాలని హాజరు శాతం పెంచాలని అందుకు తల్లిదం డ్రులతో ప్రతి 3 వ శనివారం సమావేశాలు నిర్వహించి కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో లో విద్యాశాఖ ఆధ్వర్యంలో అజెండా అంశాలు విద్యార్థుల హాజరు శాతం, పీటీఎం, ఎఫ్ఎల్ఎన్ తదితర వాటిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభ్యాస సామర్థ్యాలను, విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి విద్యార్థులు గైర్హాజరు కాకుండా చూడాలన్నారు. ఒకటవ తర గతి నుంచి 5వ తరగతి వరకు ప్రతి స్కూల్‌లో రీడింగ్ రూమ్ ఏర్పాటు చేసి తరగతుల వారీగా టైం టేబుల్ ప్రకారం అన్ని సబ్జెక్టుల వారీగా చదివించాలని తెలిపారు. పదవ తరగతిలో వంద శాతం ఉత్తీ ర్ణత సాధించి జిల్లాను ముందంజలో ఉంచేందుకు ప్రత్యేక బోధనా ప్రణాళికతో విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను త్రిబుల్ ఐటీ లో చేర్పించాలని తెలిపారు. 3, 6, 9 తర గతుల విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు తెలుగు, ఇంగ్లిష్, మ్యాథ్స్, ఫిజిక్స్‌లపై రిసోర్స్ పర్సన్లను ఏర్పాటు చేసి ఉపాధ్యాయులకు ఓరియంటేషన్ ఇవ్వాలని తెలిపారు. ఉపాధ్యా యుల బదిలీలు, ఉద్యోగోన్నతుల అనంతరం ఇంకా 131 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లున్నారని, ఆయా మండలాల్లో సర్దుబాటు చేయా లని సూచించారు. ఈ సమావేశం లో ట్రెయినీ కలెక్టర్ మాలవిక అభి గ్యాన్, డీఈవో ప్రణీత, ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలు, తదిత రులు పాల్గొన్నారు

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించిన కలెక్టర్

పట్టణంలోని బాలాజీ నగర్‌లో గురువారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా పర్యటించి పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్యంపై అవగాహన కల్పిం చారు. ఇంటింటికీ వెళ్లి సీజనల్ వ్యాధులు, వర్షం నీరు నిల్వ ఉండ కుండా, ఈగలు, దోమలు వాలకుండా శుభ్రత పాటించాలని అవగా హన కల్పించారు. కలెక్టర్ వెంట వైద్యాధికారులు కే.కృష్ణ, నరేందర్ రాథోడ్, శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, శానిటరీ ఇన్ స్పెక్టర్ నరేందర్, వైద్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలి

నిర్మల్ చైన్‌గేట్, ఆగస్టు,22: సాధారణ ప్రసవాల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాలు, రోగులకు అందుతున్న సేవలు, సిబ్బంది విధులు తదితర అంశాలపై వైద్యాధికా రులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ప్రసవాలతో తల్లి బిడ్డలకు కలిగే ప్రయోజనాలపై గర్భిణులు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిం చాలన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో అందిస్తున్న సేవలపై చార్టులు ఏర్పాటు చేయాలన్నారు. రోగులకు అందిస్తున్న సేవలు, చికిత్స వివ రాలు రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఎం హెచ్‌వో రాజేందర్, వైద్యాధికారులు సునీల్, సురేశ్, సరోజ, సౌమ్య తదితరులు ఉన్నారు.

డెంగ్యూ వ్యాధిని ఎలిసా టెస్ట్‌తోనే నిర్ధారించాలి

ఎదులాపురం,ఆగస్టు22: డెంగ్యూ పరీక్షలు ఎలిసా పరీక్ష ద్వారానే నిర్ధా రించాలని ఆదిలాబాద్ డీఎంహెచ్‌వో కే.కృష్ణ అన్నారు. గురువారం డీఎం హెచ్‌వో కార్యాలయంలో ప్రైవేట్ ల్యాబ్ టెక్నీషియన్లతో సమావేశం నిర్వ హించారు. పూర్తి ప్రమాణాలతో రోగుల నమూనాల్ సేకరించాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలని క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 2010 ప్రకారం దవాఖానలు, డయాగ్నాస్టిక్ కేంద్రాలు, క్లినిక్‌లు కచ్చితంగా డీఎంహెచ్‌వో కార్యాలయంలో నమోదు చేయాలన్నారు. ల్యాబ్ టెక్నిక్‌ల్స్ సేవల రుసుము పట్టిక అందించే సేవలను వివరాలను అర్హత సర్టిఫిక